మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం - 11 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 8

## బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం,కలెక్టరేట్ ఫిబ్రవరి10 మనంన్యూస్ :** బాల్య వివాహ రహితంగా అనంత పురం జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లో ఐసీడీఎస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో 'బాల్య వివాహ విముక్త భారత్' కార్యక్రమానికి

మిగతా 2లో

# ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు ఎంపీల ఘన స్వాగతం



### ఎంపీలతో కలిసి ఆహ్వానం పలికిన అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** ఢిల్లీపర్యటనకువెళ్లిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఢిల్లీ విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ సహచర ఎంపీల అందరితో కలిసి ముఖ్యమంత్రికి సాదర ఆహ్వానం పలికారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రి వెంట నడుస్తూ అనంతపురం జిల్లా పరిస్థితులను ఢిల్లీ దృష్టికి తీసుకురావడంపై





మిగతా 2లో

## డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**బుక్కపట్నం ఫిబ్రవరి10 మనం న్యూస్ :** బుక్కపట్నం శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన కళాశాల సిబ్బంది గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కళాశాల విద్యార్థిని విద్యార్థులతో మమేకమై వాళ్లకు అనేక ప్రశ్నలు సంధించారు. అందులో భాగంగా భవిష్యత్తులో మీరు ఏమవుతారు అని ప్రశ్నిం చారు. పిల్లలు కొంత మంది పోలీస్ టీచర్లు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు వ్యాపారవేత్తలు రైతులు అవుతామని తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విత్తనం ఏ విధంగా అయితే భూమి నుంచి చీల్చుకొని వచ్చి సమాజానికి ఏ విధంగా

మిగతా 2లో

## సమయపాలన పాటించని పశువైద్యఅధికారి

**బొమ్మనహాల్ ఫిబ్రవరి 10 మనం న్యూస్ :** మండల కేంద్రం లోని స్థానిక పశు సంవర్ధక శాఖలోని ప్రభుత్వ పశు వైద్యాశాలలో విధులు నిర్వహిస్తున్న అక్కడి పశు వైద్యఅధికారి సమయ పాలన పాటించడం లేదని ఎప్పుడు వస్తాడో,ఎప్పుడు వెళ్తాడో తెలియ డం లేదని ప్రజలు, రైతులు ఆరోపి స్తున్నారు.రైతులు వారి పశువులను తీసుకునివైద్యం కొరకు వెళ్లినప్పుడు అక్కడి వైద్యుడు అందుబాటులో ఉండడం లేదని ఆరోపిస్తున్నారు. కొన్నిసందర్భాల్లోవైద్యులు చేయా ల్సిన చికిత్సలను కింది సిబ్బందితో వైద్యం చేయి స్తున్నట్టు,అలాగే కొన్ని సందర్భాల్లో ఆ సిబ్బంది

మిగతా 2లో




## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాలు



**గుత్తి , ఫిబ్రవరి 10 (మనంన్యూస్) :** సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పకడ్బందీగా నిర్వహిం చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశిం చారు. మంగళవారం గుత్తి మండలం సేవా గఢ్‌లోని శ్రీ సేవాలాల్ మహా రాజ్ ఆలయంసమీపంలోని సమావేశ హాల్‌లో ఈ నెల 13, 14, 15 తేదీలలో నిర్వహించనున్న శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుక లకు సంబంధించి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో

మిగతా 2లో

# ప్రభుత్వ వైపల్యాలను కప్పి పుచ్చుకునేందుకే సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్..

### వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం ఫిబ్రవరి 10 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ వైపల్యాలను కప్పి పుచ్చుకునేందుకే సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూచంద్రబాబు నాయుడు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని, అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు రాజకీ యంగా ఆయన అభద్రతా భావంలో మునిగిపోయార న్నారు. 20 నెలల్లో సీఎం ఇచ్చిన హామీలు అరకొరగా అమలయ్యాయన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని కప్పి పుచ్చుకునేందుకు సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. కల్తీ మద్యం, వివేకానందరెడ్డి హత్య అంటూ చివరకు శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని దుష్ప్రచారం చేస్తున్నార న్నారు. సీఎం చంద్రబాబు,



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్, టీడీపీ నేతలు తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు, పంది కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేశారన్నారు. చంద్ర బాబు చేసిన ఆరోపణలపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది తమ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, బీజేపీ నేత సుబ్ర మణ్యంలని అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ సిట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఇద్దరు సీబీఐ అధికారులు ఉంటే మరో ఇద్దరు ఈ రాష్ట్ర ప్రభుత్వ అధికారులే ఉన్నార న్నారు. చివరకు లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వు లేదని ఎన్‌డీఆర్‌ఏ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు తేల్చినా ఇంకా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు దుష్ప్రచారాలు ఆపడం లేదన్నారు.సిట్ నివేదికలో వాస్తవాలు బయటకు రావడం సీఎం చంద్రబాబుకు రుచించడం లేదన్నారు.. వారి ఆరోపణలు అపద్ధమని తేలడంతో మళ్లీ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను చంద్రబాబు దెబ్బతీశారన్నారు. శ్రీవారి లడ్డూను మహాప్రసాదంగా అందరూ తీసుకుంటారని, అలాంటి లడ్డూను తన రాజకీయ ప్రయోజనాలకు సీఎం చంద్రబాబు వాడుకుం టున్నారన్నారు.లడ్డూలో కెమికల్స్ కలిశాయని మరో దుష్ప్రచారానికి దిగారన్నారు.. చంద్రబాబుకు ఎంతో పరిపాలన అనుభవం ఉందని,అలాంటి వ్యక్తి బాత్‌రూంలో కలిపే కెమికల్స్ శ్రీవారి లడ్డూలో కలిపారని చెప్పడానికి ఆయనకు నోరెలా వచ్చిందని

మిగతా 2లో

# ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు ఎంపీల ఘన స్వాగతం

సీఎంతో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబికా లక్ష్మీనారాయణ నుంచి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరిగిన ఎంపీల సమావేశంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జయంతి వేడుకల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆర్డీఓ, డీఎస్పీ సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేపట్టాల న్నారు. అలాగే శానిటేషన్‌కు అవసరమైన సిబ్బందిని ముందుగానే నియమించి, ఎలాంటి అసౌకర్యం లేకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రస్ట్ వారితో సమన్వయం చేసుకుని తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. వేడుకల నిర్వహణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఉపయోగపడుతుందో అలాగే విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడాలని తెలియజేశారు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకోవాలని కూడా తెలియజేశారు. విద్యార్థులు సంకల్పబలంతో చదివితే సాధించలేనిది ఏదీలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కేశ్రీనివాసులు డాక్టర్ విరాజ్ మహమ్మద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జిఓబిలేసు భారతి సామకోటిశంకరవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పక్షుల రక్షణపై అవగాహన కార్యక్రమం

**డి. హీరెహాల్ ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో ఎంపిపీ పాఠశాలలో "పక్షులను రక్షించండి" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుజ్లాన్ సంస్థ ప్రోగ్రామ్ పార్టనర్‌గా, మాస్ ఎడ్యుకేషన్ సంస్థ అమలు భాగస్వామిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పక్షుల సంరక్షణలో భాగంగా విద్యార్థులకు గూళ్లను (నేస్ట్స్ ) పంపిణీ చేశారు. వేసవి కాలంలో పక్షులు ఎదుర్కొనే సమస్యలు, వాటిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీనివాసులుమాట్లాడుతూ పక్షులను రక్షించడం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడవచ్చని, ప్రతి విద్యార్థి తన ఇంటి పరిసరాల్లో పక్షుల కోసం నీరు, గూళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పార్వతి, రూపా దేవి, విజయశాంతి, అనిల్ కుమార్, మాస్ సంస్థ అవుట్‌రీచ్ వర్కర్లు జె. లక్ష్మి, పరమేశ్వర మరియు పియర్ ఎడ్యుకేటర్ ప్రియాంక విద్యార్థులు,ఆర్.శ్రీనివాసులు,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైపల్యాలను కప్పి పుచ్చుకునేందుకే సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్..

అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనాచేసిన తప్పును సీఎం చంద్రబాబు ఒప్పుకోవాలన్నారు. ఎన్నికల సమయం లో మహిళలకు నెల నెలా రూ. 1500 ఇస్తామన్నారని, అదేవిదంగా నిరు ద్యోగులకురూ. 3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారన్నారు. ఎవరైనా ఈ హామీల గురించి అడిగితే ఉండండయ్యా లడ్డూలో కల్తీ జరిగింది అంటూ డైవర్ట్ చేసే పరిస్థితికి సీఎం చంద్రబాబు దిగజారారని అన్నారు. చివరకు కేబినెట్ సమావేశాల్లో కూడా ఇదే చర్చలన్నారు.. చంద్రబాబుకు జగన్ ఫోబియా పట్టుకుందని, చివరకు నిద్రలో కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు వై. ఎస్.జగన్‌ను కలవరిస్తున్నారన్నారు. రాజకీయాల్లో చంద్రబాబు కు ఎవరు అడ్డువచ్చినా వారిపై లేనిపోని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిం దన్నారు.. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కూడా ఏదో ఒక మరక అంటించాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తక్కువ ధరకు నెయ్యి వస్తుందా? అని అంటున్నారని, చంద్రబాబు కూడా వ్యాపారంలో ఉన్నారని,ఆయనకు డెయిరీలు ఉన్నాయన్నారు. చంద్రబాబు హయాంలో తక్కువ ధరకే నెయ్యి కొనుగోలు చేయలేదా?అని అనంత వెంకట రామిరెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో సరఫరా జరిగి రిజెక్ట్ చేసిన ట్యాంకర్ల నుంచి తీసుకున్న నెయ్యి శాంపిళ్ల పైనే ప్రస్తుతం కేసు నడుస్తోం దన్నారు. పరిపాలనలో అన్ని రకాలుగా వైఫల్యం చెందిన చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. శ్రీవారి లడ్డూ విషయంలో తనకు అనుకూలంగా రిపోర్ట్ వచ్చే వరకు విచారణ చేయాలన్నదే లక్ష్యంగా చంద్రబాబు ముందుకు వెళ్తున్నార న్నారు.. అందుకే సిట్ నివేదిక వచ్చినా మళ్లీ ఏకసభ్య కమిషన్ అంటున్నార న్నారు. చంద్రబాబు పాపం పండడం వల్లే శ్రీవారి లడ్డూ విషయంలో ఆయన చేసిన ఆరోపణలపై వాస్తవాలన్నీ బయటకు వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు, కూటమి నేతలు క్షమాపణలు చెప్పి పరిపాలన, హామీల అమలుపై దృష్టి పెట్టాలని అనంత వెంకటరామిరెడ్డి హితవు పలికారు..

## బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

శ్రీకారం చుట్టగా, బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు నెలల పాటు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు నిర్వహిస్తే ఎదురయ్యే చట్టపరమైన శిక్షలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ అరుణ కుమారి, జిల్లా బాలల పరిరక్షణాధికారి ఆర్.మంజునాథ, డీఆర్‌డీఏ పీడీ శైలజ, ఓఎసి శాంతమ్మ, డివియాక్ట్ ఉమా, నర్మదా ఆర్డిటిఆదినారాయణ,భానుజ, అలాగే డీసీపీయూ నుంచి సమీర్, వసంతలక్ష్మి, కమలాక్షి, వెంకట్, చైల్డ్ హెల్ప్‌లైన్ ఇర్ఫాన్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని పశువైద్యఅధికారి

కూడా విధుల సమయంలో ఇష్టారాజ్యాంగా వెళ్లిపోతున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో కొన్ని సందర్భాల్లో అక్కడికి వచ్చే రైతులు వెను తిరిగి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. నా పశు వైద్యశాల నా ఇష్టం అనే విధంగా వ్యవహరిస్తున్నట్లు స్థానికుల నుండి సమగ్ర సమాచారం. కావున ఇప్పటికైనా స్థాయి అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తే విధుల పట్ల అక్కడి వైద్యుడు సమయపాలన లో నిర్లక్ష్యం బయటపడుతుందని, కావున అధికారుల స్పందించాలని ప్రజలు కోరుచున్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.లోకేష్

**డి. హీరేహాళ్ ఫిబ్రవరి 9 మనంన్యూస్:** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు చీ. లోకేష్ పిలుపునిచ్చారు. ఈరోజు డి హీరేహాల్ మండలం కేంద్రంలో ఆటో ,హమాలి కార్మికులతో కలిసి గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపల్, సివిల్ సప్లై, భవన నిర్మాణ కార్మికులు, వెలుగు ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు, జనరల్ హమాలీలు సహా అన్ని రంగాల కార్మికులు ఈ సమ్మెలో భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో , రైతు సంఘం జిల్లా కమిటీసభ్యుడు ఎంమల్లికార్జున, హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు లింగన్న, అమాలి సభ్యులు వన్నూరు స్వామి ,లక్ష్మన్న ,నాగరాజు తమ్మయ్య ,నాగేంద్ర ,ఆటో సభ్యులు ఉల్లిగప్ప ,రాము గోపాల ,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ నరసాపురం కుంటకు సాగునీరు ఇవ్వండి

### డిప్యూటీ తహశీల్దార్‌కి వినతపత్రం

**సింగనమల ఫిబ్రవరి 9 మనంన్యూస్ :** సింగనమల మండలం కేంద్రంలో శ్రీ రంగరాయల చెరువు దగ్గర నుండిసింగనమల చెరువు నుంచి గోవిందరావుపేట కాలవల దగ్గర వృధా అయిన కాలువ నీటిని శోధన పల్లి పంచాయతీలో ఉన్న ఈస్ట్ నరసాపురం కుంట కట్టకు నీటిని చేరేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ నారాయణ స్వామికి వినతి పత్రం అందించారు బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబి రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ సింగనమల చెరువు నుండి వృధాగా పోతున్న నీరును ఈస్ట్ నరసాపురం కుంటకు సాగునీరు అందించాలని ఆయన కోరారు పశువులకు మరియు భూగర్భ జలాలకు భూములకు సతాలు వస్తాయని వృధాగా చేయరాదని వెంటనే పనులను ప్రారంభించాలని కోరారు ఈ కార్యక్రమంలో చాకలి వెంకటేష్ , సురేంద్రబాబు, నాగ ముని తదిత రైతులు పాల్గొనడం జరిగింది

## దూరదృష్టి కలిగిన నేత 'సీఎం చంద్రబాబు నాయుడు'

### అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** దూరదృష్టి కలిగిన మేధావి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ అభివర్ణించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి హృదయపూర్వకంగా ఆహ్వానించినట్లు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను బలంగా ముందుకు తీసుకెళ్లాలనే ఆయన అచంచల నిబద్ధత, అలాగే రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో సమర్థవంతంగా చర్చలు జరిపే ఆయన దూరదృష్టి ఈ సందర్శనలో స్పష్టంగా కనిపించిందని ఎంపీ పేర్కొన్నారు.

## బాల్య వివాహ విముక్తి రథాన్ని ప్రారంభించిన తహసీల్దార్ రవి నాయక్

**నల్లచెరువు ఫిబ్రవరి 10 మనం న్యూస్ :** మండల కేంద్రంలో తహసిల్దార్ రవి నాయక్ మంగళవారం బాల్య వివాహ విముక్తి రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఈ రథాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం ఎస్.ఐ మక్బూల్ బాషా మాట్లాడుతూ బాలుడికి 21 సంవత్సరాలు, బాలికకు 18 సంవత్సరాలు నిండక ముందే వివాహం చేస్తే అది చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. దీనివల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాంటి బాల్య వివాహాలకు పాల్పడితే తల్లిదండ్రులతో పాటు ఫోటోగ్రాఫర్లు, పురోహితులు, కళ్యాణ మండప నిర్వాహకులు, విషయం తెలిసి కూడా వివాహాన్ని ఆపని అధికారులకు సైతం బాల్య వివాహ నిషేధ చట్టం కింద రెండేళ్ల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఈ ప్రచార రథం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అనంతరం ఎంఈఓ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరిత్త నేరమన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించే తల్లిదండ్రులు బాల బాలికల జీవితాలను మూలకంపులో తోచినట్లేనని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు అయితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకటరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ హరిత, వీఆర్వో సుశీలతో పాటు రెవెన్యూ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు



**ఆత్మకూరు ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** మండలపరిధిలోని సనప తోపు దుర్తి వేపచెర్ల పంచాయతీగ్రామాలలోమంగళవారంజరుగుతున్న యునైటెడ్ కుటుం బాల సర్వేఈ కేవైసీ అక్షరాంధ్ర లను ఎంపీడీవో లక్ష్మీనరసింహస్వామి డిప్యూటీ ఎంపీడీవో సాదిక్ ఆకస్మికంగా సందర్శించారు జరుగుతున్న సర్వే గురించిప్రభుత్వపథకాలప్రగతినిగురించిసచివాలయ సిబ్బందితో సమీక్షించారురాబోయేవేసవికాలంలోవచ్చే మంచినీటి ఎద్దడి గుర్తించి తీసుకొనవలసిన చర్యలగురించి ముందస్తుకార్యక్రమాలఅమలుగురించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు పంచాయితీ కార్యదర్శులు మురళి కమల్ పోతులయ్య శ్రీమతిరతి శిరీషవీఆర్వోలు వసంత రాయుడుసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



## పలువురు నేతలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 10, మనంన్యూస్:** ధర్మవరం మాజీ శాసన సభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వైకాపా బాధితులని మంగళవారం పరామర్శించారు.ధర్మవరం రూరల్ పరిధిలోనే పోతుకుంట, ఏలుకుంట్ల గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పర్యటించి అనారోగ్యానికి గురైన బాధితులని పరామర్శించారు. ఆయన వెంట వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**అనంతపురం ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** సాక్ష్యం ఆధ్వర్యంలో నగరంలోని వన్ ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ క్లినిక్ సెంటర్లో మంగళవారం 18 సంవత్సరాలలోపు పిల్లలకు సిపి, ఉచిత ఫిజియోథెరపీ సేవలను డాక్టర్ నందిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సేవలను రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జె. మల్లికార్జున, శ్రీప్రతాప్‌రెడ్డి, సాక్ష్యం అధ్యక్షులు సుంకు వేణుగోపాల్, న్యాయవాది వారణాసి అరుణ్ చైతన్య తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ18సంవత్సరాల లోపు మానసిక, ప్రత్యేక పాఠశాల పిల్లలు తల్లిదండ్రులు ఈ క్లినిక్‌లో ఉచిత ఫిజియోథెరపీ సేవలను..పొంది సేవలనుసద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. ఫిజియోథెరపీ అవసరమైన వారు .. నగరంలోని చంద్ర హాస్పిటల్ ఈయనకు వైపు ఉన్నవన్ ఫిజియో.. ఫిజియోథెరపీ క్లినిక్ లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

# పెరుగుతున్న సైబర్ నేరాలు..ఆన్లైన్ మోసాలు.. అప్రమత్తంగా ఉండాలి

**■ ఎన్ఐసిఐఆర్ఏడి రోలౌట్ మేనేజర్ సోమ్లానాయక్ ■ ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో ఘనంగా సేఫర్ ఇంటర్నెట్ డే**



**అనంతపురం, ఫిబ్రవరి 10 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రస్తుత కాలంలో రోజురోజుకూ సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు పెరుగుతున్నాయని కనుక అప్రమత్తంగా ఉండాలని ఎన్ఐసిఐ. ఆర్ఏడి రోలౌట్ మేనేజర్ సోమ్లా నాయక్ సూచించారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కాలేజీలో సేఫర్ ఇంటర్నెట్ డే 2026 కార్యక్రమాన్ని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐసి ఏడిఐఓ టి.భారతి, ప్రొఫెసర్ డా.శివ్ కుమార్ (పరీక్ష నియంత్రణ అధికారి), కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్ఐసి ఐఆర్ఏడి రోల్ఔట్ మేనేజర్ సోమ్లానాయక్, ఈ–ఆఫీస్ అసోసియేట్స్ అనిల్, అభిలాష్ లు పాల్గొని విద్యార్థులకు అవగాహన సెమినార్ నిర్వహించారు. సెమినార్‌లో డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, కృత్రిమ మేధ వినియోగం వల్ల ఏర్పడే ప్రమాదాలు గురించి విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. సెమినార్‌లోప్రధానంగాచర్చించిన అంశాలు ఆన్‌లైన్ స్కాంలను గుర్తించే విధానాలు ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఉపయోగించే మార్గాలు తెలుసుకోవాలన్నారు.ఏ. 1 డీప్‌ఫేక్‌లు, వాయిస్ క్లోనింగ్ ద్వారా జరుగుతున్న మోసాలు సైబర్ క్రైమ్‌ల నుండి వ్యక్తిగత సమాచార రక్షణ సోషల్ మీడియా వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా అనుమానాస్పద లింకులు, న్యూస్ ఆర్టికల్స్ క్లిక్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.ఓటీపీ, కె.వై.సి, ఫిషింగ్, యు.పి.ఐ స్కామ్‌ల వంటి ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలియని లింకులు క్లిక్ చేయడం, నమ్మకంలేని వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేయడం, అపరిచితుల నుండి వచ్చిన కాల్స్, మెసేజ్‌లకు స్పందించడం అత్యంత ప్రమాదకరమని విద్యార్థులను హెచ్చరించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.సైబర్ క్రైమ్ .గవర్నమెంట్. ఇన్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. అవసరమైతేసమీపపోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా కాలేజీ అధ్యాపకులు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లోసైబర్‌భద్రతపైచైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.



# జగనన్నను మరొక్కసారి సిఎంగా చూసేందుకు కలసి కట్టుగా శ్రమిద్దాం

**■ వైసిపి అనుబంధ విభాగాలు కమిటీలు ఏర్పాటుకు చర్యలు ■ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు**



**మడకశిర, ఫిబ్రవరి 10,మనంన్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకునేంతవరకు మనమందరం, ప్రతిఒక్కరు కలసి కట్టుగా శ్రమిద్దామని వైసిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతారాజు తెలిపారు. గుడిబండ మండలం శంకరగల్లు పంచాయతీలో వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వారి ఆదేశాలమేరకు మంగళవారం పంచాయతీ కమిటీ, అనుబంధ విభాగాల కమిటీ ఏర్పాటు డిజిటలేషన్ ఐడీ కార్డులు నిమిత్తం పంచాయతీ కమిటీతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కాంత రాజు మాట్లాడుతూ ప్రతి పంచాయతికి 100 మంది చొప్పున జగనన్న సైనికులను ఎంపిక చేయడం వారికి ఐడి కార్డులు ఇవ్వడంతో పాటు అండగా ప్రమాద భీమా,తదితర సౌకర్యాలను అందించడంతో పాటు వారు వైసిపి మరింత బలోపేతానికి ఈ జగనన్న సైనికులు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ డియల్ యాంజేరగౌడ రాష్ట్ర కుంచిటి ఒకలిగా కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నాగన్న, పంచాయతీ కన్వీనర్ హరీష్, శంకరగల్లు గ్రామానికి చెందిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, నాగేంద్రప్ప వీరక్యా తరాయప్ప, మనోహర్, రాజు తదితరులు జగనన్న సైనికులు పాల్గొన్నారు.

# అనవసరంగా సిజేరియన్‌లు చేయరాదు

**డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి**



**అనంతపురం, ఫిబ్రవరి 10 మనంన్యూస్ప్రతినిధి :** సాధారణ కాన్పు సాధ్యంకాని సందర్భంలో సిజేరియన్ చేయాలని, అలా అని సిజేరియన్ అవసరం లేని కాన్పులకు సిజేరియన్ చేయడం సరైనది కాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి పేర్కొన్నారు. మంగళవారం డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లాలో గత నెలలో జరిగిన మాతృ శిశు మరణాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్లూరు మండల పరిధిలో పసాల సరస్వతి అనే మహిళ కాన్పు సందర్భంగా మరణించడంపై విచారణ చేస్తూ సంబంధిత వైద్యులు సిబ్బందిపై డిఎంహెచ్ఓ మండిపడ్డారు. ఆ మహిళకు సకాలంలో సిజరిన్ చేసి ఉండవలసినదని విశ్లేషించారు. మృతురాలి కుటుంబ సభ్యులు సిజరిన్ వద్దన్నారని అందువల్ల తాము చేయలేకపోయామని సంబంధిత డాక్టర్ చెప్పడం పట్ల డి.ఎం. అండ్.హెచ్. ఓ అభ్యంతరం తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా కాన్పులు జరపాలని, తద్వారా మాతృ మరణాలు నివారించాలన్నారు. కుటుంబ సభ్యులకు సకాలంలో అవగాహన కల్పించవలసిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని ఆమె పేర్కొన్నారు. అవగాహన కల్పించకపోయిన మహిళా సూపర్వైజర్, ఆరోగ్య కార్యకర్త, ఆశలకు మెమోలు జారీ చేయాలని డి.ఎం.హెచ్. ఓ ఆదేశించారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది గర్భవతులకు సరైన అవగాహన, ఆరోగ్య విద్య అందించాలని కోరారు. అలాగే మహిళా కాన్పు విషయంలో సిజేరియన్ అవసరమైన సందర్భంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన తాడిపత్రిలోని నిహార ఆసుపత్రికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత నెల రోజులుగా జరిగిన ఆరు శిశు మరణాలపై కూడా ఆమె సమీక్ష నిర్వహించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మాతా, శిశు మరణాలు జరగకుండా తీసుకోవలసిన పలు విషయాలను ఆమె తెలిపారు. ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే పోషకాహారం తీసుకునేలా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భందాల్చి రిజిస్ట్రేషన్ అయిన వెంటనే వారికి అందించే వైద్య సేవలు, డెలివరీ తర్వాత 42 రోజులు పాటు తల్లి బిడ్డకు అందించే వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం కూడదన్నారు.సకాలంలో వైద్య సేవలు అందించినట్లయితే తల్లి బిడ్డ మరణాలను అరికట్టవచ్చని తెలియజేశారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లలను గుర్తించి వారిని వెంటనే న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో చేర్పించాలని ఆదేశించారు. అంతిమంగా మాతా శిశు మరణాలు జరగకుండా సంబంధిత అనుబంధ శాఖలతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పనిచేయాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో డిఐఓ.డా.శేషు భూషణ్ రెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గైనకాలజీ విభాగం వైద్యులు డా.రేణుక, చిన్నపిల్లల విభాగం వైద్యులు డా.దినకర్, లోకనాథ్, అనస్థీషియావిభాగండా.సోమశేఖర్,డిఎంహెచ్వో కార్యాలయ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.శ్రీనివాస్ రెడ్డి, డా.విష్ణుమూర్తి, డిపిహెచ్ఎన్ఓ ప్రమీల, హేమలత, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మరుగుదొడ్లు.. గదులు లేక ఆరు బయట తరగతులు..!



▪ రూ. లక్షలు విలువ చేసే శుద్ధ జలాల వృధా.. ▪ ఎన్నాళ్ళు ఈ నిర్లక్షణ..?

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 10 మనంన్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యవ ంతంగా మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో సౌకర్యాలు కల్పిం చడంలో అధికారులు కార్యరూపం దాల్చడం లేదు. ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు దాదాపు 200 మంది విద్యార్థులు ఈ ఏడాది విద్యాభ్యాసం చేస్తున్నారు వీరికి తగిన విధంగా తరగతి గదులు లేక నానా వస్తువులు పడుతున్నారు. ఏడు మంది ఉపాధ్యా యులను నియామకం చేసినప్పటికీ తరగతి గదులు లేక ఆరు బయట బోధన చేయాల్సిన పరిస్థితి నెల కొంది. విద్యార్థులకుసౌకర్యవంతంగా మరుగుదొడ్లు మూత్రశాలలు శుభ్రం చేయడం లేక దుర్వాసన దుర్గం వస్తున్న నేపథ్యంలో వాటిని వినియోగించు కోవలసిన పరిస్థితి నెలకొందని విద్యార్థులు వాపోతున్నారు. రోజుకు మూడుసార్లు వాటిని శు





భ్రం చేయాల్సినటువంటి సిబ్బంది శుభ్రం చేయ కుండా అలసత్వంగా వ్యవహరిస్తుందని విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మున్సిపల్ పుర పాలక ఉన్నత పాఠశాలలో ఆయాను నియామకం చేయకపోవడంతో ఉపాధ్యాయులు చందాలు వేసుకొని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా శుభ్రం చేయడానికి ఆయాని విని యోగిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి ఆయాను నియామకం చేయాలని ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

గ్రామ సభలో ఎస్సై



**డి. హీరేహాల్ ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఓబుల పురం గ్రామంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సభనుఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, ముఖ్యంగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేసుకోవద్దు, ఒకవేళ సైబర్ క్రైమ్ భారిన పడితే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడ దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలో ప్రధానమైనచోట సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి, అలాగే ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు,అపరిచితులు సంచరించినట్లు అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఎంటీడబ్ల్యూ యాక్ట్‌కు విరుద్ధంగా నడుపుతున్న శ్రీశైలం బస్ సర్వీస్‌ను సవరించండి

– డిపో మేనేజర్ రంగబాష్యంకు ఎన్ఎంయు ఏ యూనియన్ నాయకులు వినతి

**మడకశిర, ఫిబ్రవరి 10,మనంన్యూస్:** మోటార్ ట్రాన్స్పోర్ట్ వెజెస్ యాక్ట్ కు విరుద్ధంగా నడపబడుతున్న శ్రీశైలం బస్ సర్వీసును వెంటనే సవరించాలని కోరుతూ ఏపీఎస్ ఆర్టీసీ మడకశిర డిపో మేనేజర్ రంగ బాష్యంకు ఏపిఎస్ఆర్టిసి ఎన్ఎంయూఏ నాయకులు కలిసి వినతి పత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర డిపోలో ప్రస్తుతం శ్రీశైలం సర్వీసు 922 కి.మీ.వి యూ తో 90% ఓఆర్ తో నడుపబడుతున్న విషయం తెల్సిందే నన్నారు.ఈ సర్వీసులో ఇద్దరు డ్రైవర్లు విరామం లేకుండా ఒకరు టికెట్లు జారీ చేస్తూ,ఒకరు డ్రైవింగ్ చేస్తూ దాదాపు 30 గంటల సేపు సర్వీస్ చేస్తున్నార న్నారు. రూల్స్ ప్రకారం 6రోజుల మస్టర్ ఇవ్వ వలసి ఉండగా యాక్ట్ కు విరుద్ధంగా 4 రోజులే ఇస్తున్నారన్నారు.ఈ విషయమై చాలా సార్లు డిపి టిఓకి, డిఎమ్ లకు మౌఖికంగా విన్నవించు కొన్నప్పటికి సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇటీవలే మడకశిర డిపోలో పని ఒత్తిడితో ఒక డ్రైవర్విజయవాడడ్యూటీలో ఉండగానే మరణిం చిన విషయం తెల్సిందే నన్నారు. కావున రూల్స్‌కు విరుద్ధంగా వున్న శ్రీశైలం సర్వీసును వెంటనే సవరించి 6 రోజుల మస్టర్ ఇవ్వాల్సిందిగా వారు డిమాండ్ చేసారు.డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో



ఉంచుకొనివెంటనేసమస్యను పరిష్కరించా ల్సిం దిగా యూనియన్ నాయకులు డిఎం విన్నవిస్తూ మెమోరాం దం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మడకశిర డిపో ఎన్ఎంయుఏ కార్యదర్శి కరియప్ప,చైర్మన్ముద్దప్ప,గ్యారేజ్ కమిటీ అధ్యక్షు లు రాము,కార్యదర్శి బాబు తదితరులు సభ్యులు మారుతీ ప్రసాద్ ,సిజీ ఫక్రుద్దీన్ , నారాయణ , జియావుల్లా,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రధానోపాధ్యాయుడు ఉమాపతి పేర్కొన్నారు. మంగళవారం శాంతినగర్ పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభ్యాసం చేయడానికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా గమనించి కంటి పరీక్షలు చేసి వారికి ఉచితంగా కంటి అద్దాలు అందించడం హర్ష నీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ నారాయణమ్మ, ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

**అనంతపురం, ఫిబ్రవరి 10 మనంన్యూస్ప్రతినిధి :** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారంతో ముగిసినట్లు ప్రాంతీయ పర్య వేక్షణాధి కారి వెంకటరమణ నాయక్ తెలిపారు. చివరిరోజు జరిగిన ప్రాక్టికల్స్ లో జనరల్ విద్యార్థులు 522 మందికి గాను, 518 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. నలుగురు విద్యా ర్థులు గైర్హాజర్ అయినట్లు చెప్పారు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 403 మంది విద్యార్థులకు గాను, 398 మంది హాజరైనట్లు, 05 మంది గైర్హాజర్ అయినట్లు తెలిపారు. అదేవిదంగా ఒకేష నల్ విద్యార్థులు 286 మందికి గాను, 269 మంది హాజరు కావడం జరిగిందని,18 మంది గైర్హాజర్ కావడం జరిగిందన్నారు. ఇంటర్ బోర్డు కన్వీనర్, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 02 పరీక్షా కేంద్రా లను, జిల్లా వృతి విద్యా శాఖాధికారి గురువయ్య చెట్టి 02 పరీక్షా కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 3 పరీక్షా కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు సిసి కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వ హించడం జరిగిందన్నారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జిల్లాలో పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ముగిసినట్లు వెంకట రమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నడపటానికి సహాయ సహకారాలు అందజేసిన జిల్లా యంత్రాంగానికి, ఇంటర్మీడియట్ విద్య సిబ్బ ందికి ఆయన ధన్యవాదాలు తెలియజేసారు.

# గ్రామీణ రోడ్డుకు మోక్షం...

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

**బొమ్మనహాల్ ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** పల్లె ప్రజలు నిత్యం తమ అవసరాల కోసం మండలంలోని బండూరు గ్రామం నుండి ఉద్దేహాల్ కు ఇతర గ్రామాలకు ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే క్రమంలో గత కొద్ది సం వత్సరాల కాలం నుండి రాకపోకల్లో ప్రయాణికులు, ప్రజలు చాలా తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొనేవారు. అయితే కూటమి ప్రభుత్వం, చంద్రబాబు పాలనలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రత్యేక చొరవతో ఆ గ్రామీణ రోడ్డుకు మోక్షం లభించింది. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు హర్షంవ్యక్తంచేసారు. టీడీపీ హయాంలోస్థానిక ఆపార్టీ నాయకులు ఈ సమస్య ను ఎమ్మెల్యే దృష్టికి తీసెకెళ్లి రోడ్డు మోక్షం లభించిందని, ఎప్పుడు కూడా అభివృద్ధి,సంక్షేమం టీడీపీపార్టీలోనే అదిఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యే గాఉన్నప్పుడేమాత్రమేగ్రామీణప్రాంతాలకు,ప్రధానరహదారులు పూర్తి స్థాయి లోపనులు జరుగుతాయని ప్రజల్లోఎనలేనిసంతోషం ను వ్యక్తపరుస్తున్నారు.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన నివాసాన్ని పరిశీలించిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్‌బాబు



**ధర్మవరంఅర్బన్, ఫిబ్రవరి 10, మనంన్యూస్ :** ధర్మవరం పట్టణం తిక్క స్వామి నగర్‌కు చెందిన తాడిపత్రి వెంకటలక్ష్మి నివాసం మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది, ఈ ఘటనలో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, ఫర్నిచర్, వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోయి సు మారు లక్ష రూపాయలకు పైగా నష్టం జరిగి నట్లు బాధితురాలు వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తక్షణమే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికా రులకు సమాచారం అందించి, ధర్మవరం ఎమ్మార్వోసురేష్,విద్యుత్ శాఖ ఏ.డి. నరసింహారెడ్డి లతోకలిసిఘటనపైసమగ్రంగాపర్యవేక్షణ చేపట్టా రు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాల్సిన అవసరాన్ని గుర్తించిన హరీష్ బాబు, వెంకటలక్ష్మికి 25 కిలోల బియ్యం, కంది పప్పు, నిత్యావసర సరుకులను అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అలాగే ఈ ఘటనను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి, అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు హామీ ఇచ్చారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. బాధిత కుటుం బానికి న్యాయం జరిగే వరకు తాము వెన్నంటి ఉంటామని, ప్రజల కష్టాల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, ప్రభు త్వంతరఫునఅన్నివిధాలా సహాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివా నగర్ సచివాలయ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు రవీంద్ర, నరేష్, శంకర్, శివ, తులసి దాస్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల వారి కొబ్బరి తోటలో భారీ దిగుబడులు

- పరిటాల రవి హయాంలో మూడు రకాల కొబ్బరి తోటలు సాగు
- అప్పట్లోనే కొబ్బరి సాగుకు అవార్డులు సాధించిన రవన్న
- మరోసారి భారీ దిగుబడులపై పరిటాల సునీత హర్షం



**అనంతపురం. ఫిబ్రవరి 10 మనంన్యూస్ ప్రతినిధి :** రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల వ్యవసాయ క్షేత్రంలో సాగుచేసిన కొబ్బరి తోటల నుంచి భారీ దిగుబడి వచ్చిందని ఎమ్మెల్యే పరిటాల సునీత సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె తన నివాసంలో కొబ్బరికాయలను చూపిస్తూ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవి హయాంలో తమ వ్యవసాయ క్షేత్రంలో మూడు రకాల కొబ్బరి పంటను సాగు చేశారన్నారు. అప్పట్లో మంచి దిగుబడులు రావడంతో అవార్డులు కూడా వచ్చాయన్నారు. ఇప్పుడు తాజాగా మరోసారి కొబ్బరి తోటల నుంచి భారీ దిగుబడి వచ్చిందని ఆమె తెలిపారు.మొదటి నుంచి తమ కుటుంబానికి వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని.. ఇలా పంటల నుంచి నాణ్యమైన దిగుబడులు రావడం తనకు సంతోషంగా ఉందన్నారు.

## ప్రభుత్వ అస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌గా లలిత బాధ్యతల స్వీకరణ



**అనంతపురం.ఫిబ్రవరి 10 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ గా పీవీ. లలిత నియమితులయ్యారు.ఈ మేరకు మంగళవారం ఆమె ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలతను మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించారు. ఆమెకు వారు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సూపరింటెండెంట్‌లలితనుస్టాఫ్ నర్సులు శాలువ, పూలమాలలతో సత్కరించారు.కడప రిమ్స్‌లో పని చేస్తూ ఆమె బదిలీపై అనంతపురం ప్రభుత్వ అస్పత్రికి వచ్చారు.

## మానసిక జబ్బులపై అవగాహన

**బొమ్మనహల్ ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను వైద్యులు విశ్వనాథరెడ్డి( మానసిక వైద్య నిపుణులు ) సందర్శించి అక్కడి వైద్యులు శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో ఏఎన్ఎంలకు, ఎమ్ ఎల్ హెచ్ పి, మగ ఆరోగ్య కార్యకర్తలకు ఆశ కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి మానసిక జబ్బుల పై అవగాహన కల్పించారు. అలాగే ప్రతి నెల ఆసాడే రోజున మానసిక జబ్బులు ఉన్న రోగులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని పలుసూచనలను అందించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి ఎన్. ఈశ్వరయ్య, పిహెచ్ఎన్ పి. చిలకమ్మా పాల్గొన్నారు.



## ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏ విషయంలో ద్వంద్వ వైఖరిని అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

**అనంతపురం ఫిబ్రవరి 10 మనంన్యూస్‌ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు కీలక సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరి వెనుక రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ ఆరోపించారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యంనారాయణస్వామితో కలిసి స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరులతో డి.జగదీష్ మాట్లాడారు. అనంతపురం జిల్లా ఎడారి కాబోతుందని, జిల్లాలో పేదరికము అధికంగా ఉందనే విషయాన్ని రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు గుర్తించిందన్నారు. విదేశీ ఆర్థిక సహకారంతో పేదరిక నిర్మూలనకు కంకణం కట్టుకున్న ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ నిధుల రిన్యూవల్ నిలిపివేయడం అన్యాయమన్నారు. ఆర్డిటిని రాష్ట్రం నుంచి తరిమివేయాలన్న ప్రయత్నం జరుగుతోందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి నినాదాలు చేస్తూ, మరోవైపు నిస్వార్థ సేవలు అందిస్తున్న సంస్థలను అణిచివేయడం ప్రజావ్యతిరేక విధానానికి నిదర్శనమని జగదీష్ పేర్కొన్నారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ వివిధ ప్రాంతాల్లో ఆసుపత్రుల మూసివేతకు కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలే కారణమని జగదీష్ అన్నారు.రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎఫ్‌సిఆర్‌ఏ సమస్య పరిష్కరిస్తామని చెప్పిన హామీలు అమలుకాకపోవడం రాజకీయ అవకాశవాదాన్ని బయట పెడుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు ప్రజలకు ఇచ్చిన హామీలకు వారు సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగాఉపాధిహామీవంటి పథకాల విషయంలో కేంద్రంపై ప్రశ్నించకుండా,మోడీఅమిత్‌షాఅనుకూలవైఖరి అవలంబించడం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తోందన్నారు. ఆర్డిటి వంటి సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోతే, తిరిగి తీసుకురావడం సాధ్యం కాదని ఆయన హెచ్చరించారు.ఈ అంశంపై పార్లమెంటులో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రాన్ని నిలదీయాలని జగదీష్ పిలుపునిచ్చారు. ఆర్డిటి పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజా ఉద్యమం అవసరమన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 14న అనంతపురం ప్రెస్‌క్లబ్‌లోఅన్నిరాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జగదీష్ తెలిపారు.సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.సంతోష్ కుమార్, శ్రీశైలం రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, అల్లీపూరా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## ‘గవి మఠం‘లో అధికారుల నియంతృత్వం

- ఇష్టం వచ్చిన వ్యక్తులకు పనులు అప్పగిస్తున్నారు
- ఎరుకల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్



**అనంతపురం ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** ప్రముఖ ఉరవకొండ గవి మఠం సంస్థానం నిర్వహణలో దేవాదాయ శాఖ అధికారులు నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని ఎరుకల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోల్లెగుండ్ల శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించిన పనులను గుట్టుచప్పుడు కాకుండా వారికి ఇష్టం వచ్చిన వ్యక్తులకు అప్పజెప్పుతున్నారని శేఖర్ తప్పు పట్టారు. నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ దృష్టికి తెచ్చిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. చలువ పందిళ్ళు ఏర్పాటు పనులను గుట్టుచప్పుడు కాకుండా ఏకపక్షంగా అప్పగించడం వెనక ఆంతర్యం ఏమిటో బహిర్గతం చేయాలని శేఖర్ కోరారు.

## సమస్యల వలయంలో బాలదిమ్మనపల్లి

### - గ్రామంలో మౌలిక వసతులు కరువు - వ్యవసాయం బోరు నీళ్ళే దిక్కు

**గుడిబండ ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని బాలదిమ్మనపల్లి గ్రామంలో అనేక సమస్యలతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలదిమ్మనపల్లి గ్రామం సమ స్యల వలయంలో చిక్కుకొని గ్రామంలోని ప్రజలు అల్లాడుతున్నారని వారు తెలిపారు. గ్రామంలో ప్రధానంగా గత నాలుగైదు నెలలుగా తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొందని. దీంతోపాటు గ్రామంలో డ్రైనేజీలు. సిసి రోడ్లు చాలా అధ్వానంగా మారడంతోపాటు వీధి దీపాలు సైతం నెలల తరబడి వేయక పోవడంతో గ్రామంలో అందాకారం రాజ్యమేలుతుందని వారు వాపో యారు. గ్రామంలోని మహిళలు చిన్నపిల్లలు వికలాంగులు త్రాగునీటి కోసం గ్రామానికి సమీపంలోని వ్యవసాయ బోర్ల నుండి తాగునీటిని తెచ్చుకోవడానికి రెండు మూడు కిలోమీటర్లు దూరం వెళ్లి తాగునీటిని తెచ్చుకొని దాహం తీర్చుకుంటున్నట్లు మహిళలు సరోజమ్మ. లక్ష్మీదేవి .వరలక్ష్మి .సౌభాగ్యమ్మ .మహాదేవమ్మ .గంగమ్మ. నాగమ్మ. తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు గ్రామంలోని డ్రైనేజీలు. సిసి రోడ్లు గుంతలమయమైఅత్యంత అద్వానంగా మారాయని దీంతో ప్రజలు కనీసం కాలినడకన కూడా నడిచేం దుకు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వాపోయారు.తాగునీటి కోసం మహిళలు పిల్లలు వికలాంగులు రెండు మూడు కిలోమీటర్లు దూరం వెళ్లి వ్యవసాయం బోర్ల నుండి నీటిని తీసుకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని. ఈ క్రమంలో పలువురు పిల్లలు .వికలాం గులు. పలుమార్లు ప్రమాదాలకు గురి అయిన సంఘటనలుకూడా ఇటీవల చోటుచేసు కున్నాయని వారు తెలిపారు. గ్రామంలోని త్రాగునీరు. సిసి రోడ్లు. డ్రైనేజీల. వీధి దీపాల లాంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించమని ఎన్నిసార్లు అటు అధికారులకు ఇటు ప్రజాప్రతినిధులకు విన్నవించు కున్న సమస్యలను పరిష్కరించకపోగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని.దీంతో గ్రామంలోని ప్రజలు నెలల తరబడి అనేక సమస్యలతో సతమవుతున్నరని మా సమస్యలను ఎవరికి చెప్పు కోవాలో దిక్కుతోచడం లేదని వారి సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు. ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి గ్రామంలో కనీస సౌకర్యాలను. మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామంలోని ప్రజలను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని. లేనిపక్షంలో మండల కేంద్రమైన గుడిబండలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రొళ్ల అగళి మండలాల్లో వైసిపి రచ్చబండ

### - హాజరైన పరిశీలకులు రఘునాథ్ రెడ్డి అనంతరాజు ఈరలక్కప్పలు



**మడకశిర, ఫిబ్రవరి 10,మనంన్యూస్:** అగళి, రొళ్ల మండలాల్లో మంగళవారం వైసిపి ఆధ్వర్యంలో రచ్చ బండ కార్యక్రమాలను నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదిశలమేరకు నిర్వహిస్తున్న వైసిపి రచ్చబండ కార్యక్రమానికి మడకశిర నియో జకవర్గం పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, రొళ్ల జడ్పీటీసీ బి. అనంతరాజు, మడకశిర ఇంచార్జి ఈరలక్కప్ప, జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి తది తరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైసిపి అనుబంధ విభాగల కమిటీలు, ప్రతి పంచాయతికి 100 మంది చొప్పున జగనన్న సైనికులకు డిజిటలిజేషన్, ఐడి కార్డులు తదితర వాటిపై సమావేశంలో నాయకులతో, కార్యకర్తలతో చర్చించారు. ఈ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాల్సిందిగా మండల, పంచాయతీ కమిటీలకు వారు పలు సూచనలు, సలహాలు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిబండ జడ్పిటిసి భూత రాజు, మడకశిర బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశ్వత్ నారాయణ, రొళ్ల, అగళి మండల కన్వీనర్లు నరసింహారెడ్డి స్టూడియో శ్రీనివాస్, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తందితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీనారాయణ గురుమూర్తిలకు ఘన సన్మానం

- సింగల్ విండో అధ్యక్షుడు ఎంపీటీసీ సర్పంచులు



**అమరాపురం, ఫిబ్రవరి 10,మనంన్యూస్:** రాష్ట్ర కుంచిటివక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తిలకు స్థానిక సింగల్ విండో అధ్యక్షుడు ఎన్. గణేష్, ఎంపీటీసీ, సర్పంచులు కలసి శాలువా కప్పి, పూల మాలవేసి ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన అమరాపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంనందు ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్యుల సాధారణ సమీవేశంనకు, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్,మడకశిరమార్కెట్ యార్డు చైర్మన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశం అనంతరం స్థానిక సింగల్ విండో అధ్యక్షుడు, మండలంలోని ఎంపీటీసీ, సర్పంచులు కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావు, తహసీల్దార్ లక్ష్మీ నరసింహం, ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీలు నారాయణ గౌడ, కెంచప్ప, హనుమంతరాయ, నాగభూషణ,ఓంకార స్వామి, సర్పంచులు గిరిజమ్మ సదానంద గౌడ, నాగమణి హితేశీద్ర, గిరిజమ్మ ఈరన్న, గోవిందప్ప,తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## లారీ, ద్విచక్రవాహనం ఢీ...

ఇద్దరికి గాయాలు



**బొమ్మనహాళ్ ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** మండలం లోని ఉద్దేహాళ్ గ్రామం ప్రధాన రహదారి కళ్యాణదుర్గం వయా బళ్లారి రోడ్డు నందు లారీ, ద్విచక్రవాహనం ఢీ కొనడంతో ఇద్దరికి వ్యక్తులకు తీవ్రగాయాలు అయ్యాయనిఅక్కడివారు తెలిపారు. ఈ ఘటన మంగళ వారం రాత్రి చోటు చేసుకోంది. స్థానికుల సమాచారం మేరకు మండలం లోని కొళగానహళ్లి గ్రామానికి చెందిన ఉమేష్, శింగానహళ్లి గ్రామానికి చెందిన సురేష్ ఇద్దరు ఒకే ద్విచక్రవాహనంలో మండల కేంద్రం వైపు గా వెళ్తున్న నేపథ్యంలో ఉద్దేహాళ్ వైపు నుండి వస్తున్న బైక్ బళ్లారి వైపు వెళ్తున లారీ ఢీ కొన్నాయి.ఈ ఘటన లో ఉమేష్, సురేష్ కు తీవ్ర గాయాలపాలయ్యారు. మెరుగైన చికిత్స కొరకు అక్కడి వారు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి బళ్లారి అసుపత్రికి తరలిం చారు.ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఘనంగా మహమ్మద్ హుసఫ్ జన్మదిన వేడుకలు



**కణేకల్ ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** మండలంలోని క్రాస్ నందు గల బొమ్మన హాల్ మనం దినపత్రిక విలేకరి తనయుడు మహమ్మద్ హుసఫ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయన నివాసంలో మంగళ వారం రాత్రి బంధుమిత్రులు మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం హుసఫ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు హాయిగా జీవించాలని భవిష్యత్‌లో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ అబ్బాయిని దీవించారు.ఈ కార్యక్రమం లో బంధు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ గుడి నిర్మాత, సేవకుడు కొండ బాలన్న మృతి



**గుత్తి రూరల్ ఫిబ్రవరి 10 మనంన్యూస్ :** గుత్తి మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన కొండ బాలన్న (96) మంగళవారం మృతి చెందాడు. తొండపాడు గ్రామంలో దత్తాత్రేయ గుడి నిర్మాత, సేవకుడుగా కొండ బాలన్న గుత్తి మండల ప్రజలకు సుపరిచితుడు. స్వగ్రామం గాజులపల్లిలో అంతక్రియలు నిర్వహిస్తున్నట్లు మృతుడి కుమారుడు తిక్క స్వామి తెలిపారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలి

జిల్లా జడ్జి భీమారావు



**అనంతపురం ఫిబ్రవరి 10 మనంన్యూస్ ప్రతినిధి :** వచ్చే నెలలో నిర్వహించబోవు జాతీయ లోక్‌అదాలత్ విజయవంతంకు సంబంధిత అధికారులు తమకుఅవసరమైనసహాయసహకారాలు అందించాలని జిల్లా జడ్జి ఈ. బీమారావు కోరారు. మంగళవారం జిల్లా జడ్జి నేతృత్వంలో కోర్టు ఆవరణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి అనంతపురం, పుట్టపర్తి జిల్లాల ఎస్పీలు పి.జగదీష్, సతీష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి మాలోల, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ఈ. భీమారావు మాట్లాడుతూ...జాతీయ లోక్‌అదాలత్ ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందించడమే తమ లక్ష్యమన్నారు. అందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయం అత్యంత అవసరమని అన్నారు. ఉభయ జిల్లాల ఎస్పీలు తమ తమ శాఖల పరిధిలో ఉన్న సమస్యలను వివరించగా, వాటి పరిష్కారాలపై జిల్లా జడ్జి బీమా రావు తగిన సూచనలు అందజేశారు. అలాగే న్యాయశాఖ అధికారులకు కూడా అవసరమైన దిశానిర్దేశం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి మాలోలా మాట్లా డుతూ ప్రభుత్వం పార్టీగా ఉన్న కేసుల్లో పరిష్కారా లకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. కనుక అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన పరిష్కారయోగ్యమైన కేసులను గుర్తించి, వాటిని లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను జిల్లా జడ్జి ఆదేశించారు.సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి సి. సత్యవాణి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అనంతపురం కార్యదర్శి ఎన్. రాజశేఖర్ లు పాల్గొన్నారు.జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు రాబోయే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని, తమ వివాదాలను సులభంగా, వేగంగా పరిష్కరించుకొని లాభపడాలన్నారు.

## హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు




**మడకశిర, ఫిబ్రవరి 10,మనంన్యూస్:** ఇదే నేల 15నుంచి జరిగే అతి పురాతనమైన, ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను ప్రతి ఒక్కరు సమన్వయంతో కలసి విజయవంతం చేయాల్సిందిగా ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, దేవాదాయ శాఖ, దేవాలయ కమిటీ చైర్మన్ లతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, ఆర్టీసీ బస్ సౌకర్యం, క్లిన్ అండ్ గ్రీన్ లతోపాటు,ఎలాంటి అవంచానియా సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఏది ఏమైనను స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేదానిలో భాగంగా ప్రభుత్వ అన్ని శాఖలఅధికారులు, ప్రజా ప్రతినిధులు, దేవాదాయ శాఖ, దేవాలయం కమిటీ చైర్మన్ తదితరులు అందరుకలసికట్టుగాసమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేసి శ్రీ సిద్దేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, దేవాలయం కమిటీ చైర్మన్ కరేగౌడ్,ఇఓ నరసింహరాజు,ఆర్టీసీడిఎంరంగబాష్యం, ఆర్డబ్ల్యూఎస్ డిఇ జె. మనూ నాయక్, ఆర్ అండ్ బి డిఇఇ లక్ష్మీనారాయణ,పి ఆర్ డిఇఇ వెంకటేశులు, రూరల్ సీఐ రాజ్ కుమార్, ఎంపీడీఓ రామారావు, తహసీల్దార్ లక్ష్మీనరసింహం, మడకశిర సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు లావణ్య, శోభరాణి,గౌతమి, ఎస్. వలీబాష, రాజ్ కుళ్లాయప్ప,ఫైరింగ్ స్టేషన్ ఎస్ఐ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా మనం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**గుత్తి, ఫిబ్రవరి 10 (మనంన్యూస్):** మనం న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళ వారం మాజీ ఎమ్మెల్యే వై. వెంకట రామిరెడ్డి ఘనంగాఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ఆయన స్వగృహంలో నిర్వహించగా, మనం న్యూస్ ప్రతి నిధులు మర్యాదపూర్వకంగా కలిసి క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు సత్యనిష్ఠతో కూడిన, బాధ్యతాయుతమైన వార్తలను అందిస్తున్న మనం న్యూస్ సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిజం సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్న ఆయన, మనం న్యూస్ మరింత అభివృద్ధి సాధించి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మనంన్యూస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పరిటాల శ్రీరామును వివాహ కార్యక్రమంకు ఆహ్వానించిన వాల్మీకి అధ్యక్షులు బండి

**రాయదుర్గం ఫిబ్రవరి 10 మనం న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తన కుమారుడు నరేంద్ర వివాహ కార్యక్రమంకు పరిటాల శ్రీరాములతోపాటు పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. మంగళవారం వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి ఆ సేవాసమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప సభ్యులతో కలిసి ఆయన అనంతపురం, గుంతకల్లు తదితర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులను



కలుసుకొని సన్మానించి పెళ్లి పత్రికలు అందజేసి తన కుమారుడి వివాహ కార్యక్రమానికి ఆహ్వానించారు. గుంతకల్లు మున్సిపల్ చైర్మన్, వన్ టౌన్ సీఐతదితరులనుకలుసుకొన రాయదుర్గం పట్టణం మార్కెట్ యార్డ్ లో జరుగునున్న తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు రామాంజనేయప్రసాద్, రామకృష్ణ,వాల్మీకిసంక్షేమసేవా సమితి సేవాసమితి సభ్యులు ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి వాల్మీకి జోగప్ప, గుండు మేస్త్రి మారెన్న, మేస్త్రి వెంకటేశులు, మిత్రులు న్యాయవాది సూర్యజాన్సన్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, కోపరేటివ్ సొసైటీ విశ్రాంతి డీలర్ వడ్డే మారెప్ప, గోల్డ్ విజి, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు, రాయదుర్గం లక్ష్మి బజార్ లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు గొల్ల బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాపులను బీసీల్లో చచ్చేందుకు అసెంబ్లీలో చర్చించాలి

**పుట్టపర్తి ఫిబ్రవరి 10 మనం న్యూస్:** 11 నుండి జరిగే అసెంబ్లీ సమావేశం లొ రాష్ట్రం లోని బలిజ కాపు ,కులస్తులు సమస్య , బీసీల్లో చేర్చే విషయంపై చర్చించాలని కాపు సంఘం నాయకులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి విన్నవించారు. మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గ కాపు సంఘం నాయకులు చింత దామోదర్, ఒడిసి జయచంద్ర బాలగంగాధర్, మణి కుమారి కోరారు. 1960"ముందు బీసీ. లుగా ఉన్న వారిని అప్పటి ప్రభుత్వం ఓసీలుగా మార్చడం జరిగిందనీ, అప్పటినుండి ఇప్పటి వరకు ఎన్నో సార్లు కమిషన్ కమిటీ లు వేశారనీ కానీ అసెంబ్లీలో ఇంతవరకు చర్చ జరగలేదని



తెలిపారు. గత మూడు అసంబ్లీ ఎన్నికల ముందు ముఖ్య మంత్రి. చంద్రబాబు నాయుడు . ఇప్పటి నాయకులు. ఉప ముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్ . మంత్రి నారా లోకేష్ బాబు ఎన్నిక ల సమయం లొ ఇచ్చిన వాగ్దానం మేరకు అసెంబ్లీ లొ ఆమోదం లభించేలా చూడాలని కోరారు. విద్యార్థులకు కాపు రుణాలు, మండలానికో కాపు భవనం, ప్రభుత్వ నిధులతో నిర్మించి ఇవ్వాలనీ. ఈ నెల 16"జరిగే శ్రీకృష్ణదేవరాయల జయంతిని రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని , ప్రభుత్వం తరపున వేడుక నిర్వ హించాలి పట్టాభిసేక మహోత్సవం."శ్రీకృష్ణ దేవరాయలవారి విగ్రహాల ఏర్పాటు కు ప్రభుత్వ స్థలము ల లో ఏర్పాటు చేసుకొనుటకు అన్ని అనుమతులు ఇవ్వాలి. భావితరాలు కు తెలిసె విధంగా విద్యార్థుల పాఠ్య పుస్తకం కం లొ ప్రచురించాలి. అనే విషయాలను సత్యసాయి జిల్లా బలిజ సంగం తరుపున వినతి ని రేపు జరిగే అసెంబ్లీ లొ ప్రస్థావించి ప్రభుత్వ పెద్దలకు తెలియ జెయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమం లొ బలిజ సంగ నాయకులు. చింతా. దామోదర్, బాలగంగాధర్ రాము, ఒడిసికన్వీనర్ జయచంద్ర మోహన్ కొత్త చెరువు. గూడా సోము శేఖర్ సమ్మిటి చంద్ర కన్వీనర్ రామకృష్ణ శ్రీనివాసులు పూల శివప్రసాద్.నల్లమాడ మణికుమారి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలోని, అబ్దుల్లా కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తాం

## - మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 10:** హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో కొల్లకుంట, ఇందిరమ్మ కాలనీ మరియు అబ్దుల్లా కాలనీ నందు మంగళవారం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ వార్డు పర్యటన చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని, వార్డులో ఉన్న ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల విడుదలైన రూ. 92.50 కోట్లల్లో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ వాణి,కౌన్సిలర్ మల్లికార్జున,టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, టీడీపీ నాయకులు ఎల్లప్ప, రామాంజి, నాగభూషణ్, రాఘవేంద్ర, అనిల్, సురేష్, రవి, శేఖర్, శ్రీనివాసులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.





# 13 న ఎస్టీయు చలో కలెక్టరేట్ ధర్నాను విజయ వంతం చేయండి

**–ఈ కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరణ.**
**–యస్టీయు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కె.క్రిష్ణమూర్తి.**

**కుందుర్పి, ఫిబ్రవరి మనం న్యూస్ ;** ఈనెల 13న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనరులు సమస్యలు పరిష్కారం చేయాలని చే పట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఎస్టీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కే ,కృష్ణమూర్తి ఉపాధ్యాయులకు మంగళవారం పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులుకు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ యస్టీయు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో మూడు దశల వారీగా పోరాటాలు చేయాలని ఈ పోరాటానికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా మొదటి దశలో 30న రాష్ట్రంలోని అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల ద్వారా ప్రభుత్వ నుంచి సమస్యల పరిష్కారాలు కోరుతూ వినతి పత్రాలు సమర్పించడం జరిగినదని పేర్కొన్నారు. రెండవ దశ పోరాటంలో భాగంగా ఈ నెల 13న మన జిల్లా కలెక్టరేట్ల ఎదుట నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి తరలి రావాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు ,కె.క్రిష్ణమూర్తి పిలుపునిస్తున్నారు. అనంతరం ఆయన కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ–ఉపాధ్యాయుల, పెన్షనర్ల పాత బకాయిలన్నీ చెల్లిస్తామని.



సిపిఎస్ ఉద్యోగుల సమస్య తీరుస్తామని, దాదాపు ఇప్పటికీ 34,000 కోట్ల పైచిలుకు బకాయిలు ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు రావాల్సి ఉన్నదని చెప్పారు. జూలై 2023 నుండి అమలు కావలసిన పిఆర్సి దాదాపు 30 నెలలు దాటి పోతున్నా, నియమించిన కమిటీ రద్దు చేశారు. కానీ ఇప్పటికీ నూతన పి ఆర్ సి కమిటీ నియమింప చేసే ఊసే లేదుని వివరించారు. పెరుగుతున్న ధరల సూచి ఆధారంగా పిఆర్సి కమిటీ వేసి వాటి సిఫారసులు అమలు చేసేలోపు తక్షణ కర్తవ్యంగా మధ్యంతర భృతి గురించి పట్టించుకోవటం లేదున్నారు. ఇంతవరకు రావలసిన సరెండర్ లీవ్ బకాయిలు, ఎ పి జి ఎల్ ఐ, పి. యఫ్ బకాయిలు చెల్లించాలి. ఇప్పటికే చెల్లించిన డిఏలకు రావలసిన దశలవారీ బకాయిలు. ఇప్పటికీ పెండింగ్లో ఉండి రావాల్సిన నాలుగు డిఏల విడుదల,చివరికి ఉద్యోగి తనువు చాలించినా రాని మట్టి ఖర్చులు సైతం రాలేదు అన్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే పుట్టలు పుట్టలుగా పేరుకుపోయిన చెల్లించని బకాయి లెన్నో వున్నయని పేర్కొన్నారు. తద్వారాసిపిఎస్ వారికి ఇంకా ఓపిఎస్ అమలే కాలేదు. కనీసం 2003 డీఎస్సీ వారికి కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 57..2023 మెమోను అమలుచేసి ఓపిఎస్ వర్తింప చేయాలి. జిల్లా యూనిట్ గా తీసుకొని కారుణ్య నియామకాలు జరిపే ఊసే లేదున్నారు. మూడు దశాబ్దాలు పూర్తి కావస్తున్న ఇంకా పరిష్కారానికి నోచుకోని ఏకీకృత సర్వీసురూలు. 2025 లో బదిలీలు పొందినప్పటికీ ఇప్పటికి కూడా రిలీవ్ కానీ ఉపాధ్యాయులు వెంటనే రిలీవ్ చేయాలి అని డీమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె, రేవణ్ణ, మండల ప్రధాన కార్యదర్శి, కె. తిప్పేస్వామి, ఆర్థిక కార్యదర్శి, మంజునాథ. జిల్లా ఉపాధ్యక్షులు, రాధాకృష్ణం రాజు,సుబ్బరామప్ప శివలింగప్ప, డి. తిప్పేస్వామి, హనుమంతప్ప జె.క్రిష్ణమూర్తి , మహేష్, రామాంజనేయులు, నాగేష్ బాబు, హనుమంతు రాయుడు , మల్లికార్జున, గురుస్వామి, వీరేష్, మంజునాథ. పిడి, దామోదర్, లింగరాజు, వాణిశ్రీ, రాజేశ్వరి,నాగవేణి, అరుణ,రోచనపాణి,గీతారాణి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



## శివరాత్రి తిమ్మమ్మమర్రిమాను ఉత్సవాలను

# ఘనంగా నిర్వహించుకుందాం

**- నియోజకవర్గ ప్రజలుకు శివయ్య దర్శణం -ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి,ఫ్రిబ్రవరి10(మనంన్యూస్):** ఎన్.పి.కుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను (గుటిబైలు) గ్రామంలో. అనాదిగా జరిగే పండుగ తిమ్మమ్మ మాంబా మహాశివ రాత్రి ఉత్సవాలు ఈ తూరి ఎన్నడు లేని విధంగా పెద్ద ఎత్తున ఈశా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఈ నెల 14,15,16 తేదీలలో జరిగే ఉత్సవాలలో కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరిగింది. మీరు అందరూ కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరు పాల్గొని శివానుగ్రహం పొందాలని మంగళవారం విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరి మీద ఆధారపడి ఉన్నది

**నంబుల పూలకుంట ఫిబ్రవరి 10 మనం న్యూస్:** మండల కేంద్రం పరిధిలో కొండల్లో గుట్టలు చెరువులు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి వ్యాపారం చేయడం చట్టరీత నేరం. పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి మీద ఆధారపడి ఉన్నదని మండల ఎమ్మార్వో దేవేందర్ నాయక్ ఇరిగేషన్ ఏఈ మహేష్ విలేకరులతో మాట్లాడుతూ చెరువులు తవ్వకం మట్టి తరలింపు కొండలు గుట్టలు తవ్వకం ద్వారా మట్టి తరలింపు చేస్తే జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జెసిబి మిషన్లో టాక్టర్లు వాహనాలు సీజ్ చేయడమే కాకుండా బాధితులపై చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయని తెలపడం జరిగింది.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల దొంగ అరెస్ట్

**ఓడి చెరువు ఫిబ్రవరి 10 మనం న్యూస్:** జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతు పొలాల్లోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ను ధ్వంసం చేసి కాపర్ వైర్లు చోరీ చేసిన ఘటనలో ఓడి చెరువు మండలం మామిళ్ళకుంట్లపల్లికి చెందిన నగిరిగిరి గంగరాజు అనే నిందితున్ని పట్టుకొని



అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. నల్లమడ సీఐ శ్రీనివాసులు ఓడి చెరువు ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు నగిరి గిరి గంగరాజు పై గతంలో 12 దొంగతనం కేసులు నమోదయ్యాయని జిల్లాలోని పలు మండలాల్లో మరో 15 కేసుల్లో నిందితుడిగా ఉంటూ తప్పించుకు తిరుగుతున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో డబురువారిపల్లి గ్రామంలోని రైతు నరసింహారెడ్డి పొలెం వద్ద నిందితుడు ఉన్నట్లు సమాచారం తో పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. ఇతనిపై ఒడిసి పరిధిలో నాలుగు బుక్కపట్నం,తలుపుల, పుట్టపర్తి, గార్లదిన్నె, ఆత్మకూరు, రామగిరి రాప్తాడు,అనంతపురం తిరుచినాపల్లి లో ఒక్కో కేసు ఉన్నట్లు తెలిపారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు తిరుగుతున్న అనుమానాస్పద వ్యక్తులు గుర్తించిన వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఊరి చివర్లో ఉన్న ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆరు నెలల నుంచి తప్పించుకు తిరుగుతున్న నింది తిన్ని పట్టుకోవడంలో చొరవ చూపిన ఎస్సై మల్లికార్జున్ రెడ్డి బీసీలు లోకేష్ ఈశ్వర్ నరసింహారెడ్డిని సిఐ అభినందించారు.

## 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కదిరి రూరల్ ఫిబ్రవరి 10 మనం న్యూస్ :** ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు తెలిపారు మంగళవారం కదిరి ఆర్ అండ్ బి బంగ్లా నుండి వేమారెడ్డి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, జీవన్ సర్కిల్ మీదుగా రాయలసీమ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన



కార్యదర్శి జి.ఎల్ నరసింహులు కదిరి పట్టణ కార్యదర్శి బాబ్ జాన్, జగన్మోహన్ లు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేకత తోనే లేబర్ కోడ్లను తెచ్చిందని, వీటిని రాష్ట్రంలో బిజెపితో కలిసిన తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం వేగంగా అమలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తిరుపాల్ జనార్ధన్ శివ ఫక్రుద్దీన్ సుధాకర్ రెడ్డి అంగన్వాడి నాయకురాళ్లు సుజాత, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.